# కరెంట్ అఫైర్స్ రౌండప్

## 2019 (జనవరి - జూన్)

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నియామక పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 2019 జనవరి నుంచి జూన్ వరకు ఆర్నెల్ల కరెంట్ అఫైర్స్ అందిస్తున్నాం.



నిన్నటి 'విద్య'తరువాయి...

- కొందరు బహిష్కృతులు రియల్ ఎస్టేట్స్‌ను సొంతం చేసుకొనేందుకు అనుమతిస్తూ వారికి శాశ్వత నివాసం కోసం సౌదీ అరేబియా ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశ పెట్టిన పథకం? – *'ప్రివిలేజ్డ్ ఇఖామా'*
- వికీపీడియా అన్ని భాషల ఎడిషన్లను బ్లాక్ చేసిన దేశం? – *చైనా*
- ఇంటర్నేషనల్ ఆర్మీ గేమ్స్ (5వ ఎడిషన్)లో భాగమైన 5వ ఆర్మీ ఇంటర్నేషనల్ స్కాట్ మాస్టర్స్ కాంపిటీషన్‌కు తొలిసారి ఆతిథ్య మివ్వనున్న దేశం? – *భారత్*
- ఆన్‌లైన్ తీవ్రవాదం, ఉగ్రవాదంపై పోరుకు, అంతర్జాలాన్ని సురక్షితం చేసేందుకు అనేక దేశాలతో కలిసి ప్యారిస్‌లో భారత్ తీసుకున్న చొరవ(ఇనీషియేటివ్) పేరు? – *'క్రైస్ట్‌చర్చ్ కాల్ టు యాక్షన్'*
- ఆర్ ఎఫ్ ఐడీ ఆధారిత యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్‌ను అమలు చేయడానికి భారత నౌకాదళంతో 300 కోట్లు రూపాయల రక్షణ కాంట్రాక్ట్‌పై సంతకం చేసిన సంస్థ? – *టెక్ మహీంద్ర*
- రెవెన్యూ పరంగా ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్‌ను అధిగమించి భారత్‌లో అతిపెద్ద సంస్థగా ఆవిర్భవించింది ఏది? – *రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్)*
- తమ వైఫై పుట్‌ప్రింట్‌ను విస్తరించడానికి గూగుల్‌తో భాగస్వామ్యం తీసుకున్న టెలీకమ్యూనికేషన్ కంపెనీ? – *బీఎస్‌ఎన్‌ఎల్*
- పీఎస్‌ఎల్‌వీ సీ–46ను ఉపయోగించి ఇస్రో ప్రయోగించిన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ పేరు? – *రీశాట్–2బీ*
- 'జనరల్ కాన్ఫరెన్స్ ఆన్ వెయిట్స్ అండ్ మెజర్స్' (సీజీపీఎం) సందర్భంగా కిలోగ్రామ్‌కు దేన్ని స్థిరాంకంగా పునర్నిర్వచించారు? – *ప్లాంక్స్ స్థిరాంకం*
- ఏ విశ్వవిద్యాలయ పరిశోధకులు – శస్త్ర చికిత్స కోసం శరీరాన్ని కత్తరించకుండా సూక్ష్మదర్శినిని (మైక్రోస్కోప్) అభివృద్ధి చేశారు? – *యూనివర్సిటీ ఆఫ్ బ్రిటీష్ కొలంబియా (యూబీసీ)*
- దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) కోసం ఒక సంస్థాగత ప్రణాళికను రూపొందించడానికి నీతీ ఆయోగ్ స్థాపించిన క్లౌడ్ కంప్యూటింగ్ వేదిక పేరు? – *ఐరావత్*
- యూనెస్కో 'ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితా'లో స్థానం దక్కించుకున్న భారత పర్వతం? – *కైలాస పర్వతం*
- వచ్చే పదేళ్లలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఎన్ని మెగా మిషన్లను ప్రారంభించనుంది? – *ఏడు*
- ఇస్రో ఎక్స్‌పోశాట్‌తో పాటు ఏ మిషన్‌ను 'డిఫెన్స్ మిషన్స్'గా వర్గీకరించింది? – *ఆదిత్యా ఎల్–1*
- ఇటీవల వెస్టర్న్ సీబోర్డ్ వద్ద పరీక్షించిన మధ్య శ్రేణి ఉపరితలం నుంచి గాలిలోకి వెళ్లే మిసైల్ స్ట్రైక్ రేంజ్ ( ఛేదన సామర్థ్యం)? – *70 కి.మీ*
- ఏ జంతువుల ఆక్రమణలను అణిచివేసేందుకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ కొత్త డీఎన్‌ఏ డేటా బేస్‌ను తయారుచేస్తోంది? –*ఇండియన్ రైనో*
- ఆసియా కప్పు 2019 ఇండియన్ వీల్‌చైర్ క్రికెట్ అసోసియేషన్ (డబ్ల్యూసీఏ)ను స్పాన్సర్ చేసిన భారత సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్? – *హలో*
- 'బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్' (బీడబ్ల్యూఎఫ్) కొత్తగా ప్రవేశపెట్టిన బ్యాడ్మింటన్ ఫార్మాట్లు? – *ఎయిర్ బ్యాడ్మింటన్ – ట్రిపుల్స్*
- 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ బయోలాజికల్ డైవర్సిటీ 2019' నేపథ్యం? – *'అవర్ బయోడైవర్సిటీ, అవర్ ఫుడ్, అవర్ హెల్త్'*
- ఏటా జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినాన్ని ఎప్పుడు పాటిస్తారు? – *మే 21*
- 'వరల్డ్ మెట్రాలజీ డే– 2019' నేపథ్యం? – *'ది ఇంటర్నేషనల్ సిస్టమ్ ఆఫ్ యూనిట్స్ –ఫండమెంటల్లీ బెటర్'*
- 'కమింగ్ రౌండ్ ది మౌంటెన్' పుస్తక రచయిత? – *రస్కిన్ బాండ్*
- భారత్ – చైనాల సైన్యం– సరిహద్దు సిబ్బంది సమావేశం (బీపీఎం) ఎక్కడ జరిగింది? – *లడఖ్*
- మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ (ఎంఓఎస్‌పీఐ) నేతృత్వంలో ఏ రెండు సంస్థల విలీనంతో కొత్త స్టాటిస్టికల్ బాడీ 'నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్' (ఎన్‌ఎస్‌ఓ) ఏర్పాటైంది? – *సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ అండ్ నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్*
- జోయన్ మిరో ప్రైజ్ అందుకోనున్న తొలి భారతీయ సమకాలీన కళాకారిణి? – *నళినీ మాలిని*
- న్యూఢిల్లీలో అనిజ్ బైజల్ ప్రారంభించిన సహారా వసతిగృహం ఎవరి కోసం ఉద్దేశించింది? – *వీర నారీలు లేదా నౌకాదళ సిబ్బంది వితంతువులు (నేవల్ విడోస్)*
- తమిళనాడులోని చెన్నైలో భారత తొలి ట్రీ (వృక్ష) అంబులెన్స్‌ను ప్రతిపాదించిన గ్రీన్ మేన్ ఆఫ్ ఇండియా(భారత హరిత మానవుడు) పేరు? – *డాక్టర్.కె. అబ్దుల్ ఘనీ*
- కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ)కు ప్లాస్టిక్ డిస్పోజల్‌పై కార్యాచరణ ప్రణాళికను సమర్పించనందుకు ఎన్ని రాష్ట్రాలకు రూ. కోటి జరిమానా విధించారు? – *25*
- గగన్‌యాన్ కార్యక్రమ వ్యోమగాముల ఎంపిక, శిక్షణ కోసం ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకున్న భారత సాయుధ దళం ? – *భారత వాయుసేన*
- పంజాబ్, గురుదాస్‌పూర్ జిల్లాలోని డేరా బాబా నానక్ క్షేత్రం, పాకిస్తాన్‌లోని గురుద్వారా దర్బార్ సాహిబ్‌లను అనుసంధానం చేసే కారిడార్ విధివిధానాలను భారత్ – పాకిస్తాన్ ఎక్కడ చర్చించాయి? – *కర్తార్‌పూర్ జీరో పాయింట్*
- రెండో షాంఘై కో–ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) మాస్ మీడియా ఫోరం ఎక్కడ జరిగింది? – *బిష్కెక్, కిర్గిస్తాన్*
- 1987 మాంట్రియల్ ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఓజోన్ పొరను క్షీణింపజేసే నిషేధిత రసాయనం సీఎఫ్‌సీ–11 లేదా ట్రైక్లోరో ఫ్లూరోమీథేన్‌ను ఉపయోగిస్తున్న దేశం? – *చైనా*
- ఐక్యరాజ్యసమితి హాబిటేట్ అసెంబ్లీ తొలి ఎగ్జిక్యూటివ్ బోర్డ్‌కు ఎన్నికైన దేశం? – *భారత్*
- ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)కు చెందిన ప్రపంచ హెల్త్ అసెంబ్లీ 72వ సెషన్ ఎక్కడ జరిగింది? – *జెనీవా, స్విట్జర్లాండ్*
- అమెరికా వైవర్స్ (రద్దు) కాలం ముగియడంతో ఏ దేశ చమురు దిగుమతిని భారత్ నిలిపివేసింది? – *ఇరాన్*
- 2020 అక్టోబర్‌లో యాంటీ–సెమిటిజాన్ని (యూదు వ్యతిరేక భావన) ఎదుర్కొనేందుకు ఉద్దేశించిన ప్రపంచ నేతల సదస్సుకు ఆతిథ్య మివ్వనున్న దేశం? – *స్వీడన్*
- పాన్ (పర్మనెంట్ అకౌంట్ నెంబర్) జారీలో భారత్‌తో కలిసి పనిచేసే గ్లోబల్ ఇంటర్నెట్ టెక్నాలజీ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రొవైడర్? – *వైర్‌కార్డ్*
- ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ (ఇండ్–రా) అంచనా ప్రకారం 2019 ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి శాతం? – *6.9%*
- వంద విమానాల సముదాయం కలిగిన నాల్గవ అతిపెద్ద భారత విమానయాన సంస్థగా ఆవిర్భవించిన సంస్థ? – *స్పైస్‌జెట్*
- 'పోర్ట్ ఆఫ్ కొలంబో'లో 'ఈస్ట్ కంటైనర్ టెర్మినల్' (ఈసీటీ) అభివృద్ధికి శ్రీలంకతో త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్న దేశాలు? – *భారత్, జపాన్*
- డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్(డీపీఐఐటీ) ప్రకారం భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎన్ని బిలియన్ డాలర్లు? – *44. 37 బిలియన్ డాలర్లు*
- సౌదీ అరేబియాకు పండ్లు, కూరగాయల ఎగుమతికి అనుమతి లభించిన భారతీయ రాష్ట్రం? – *కేరళ*
- సౌర వ్యవస్థకు వెలుపల భూమి పరిమాణంలో ఉండే 18 గ్రహాలను – (ఎర్త్ సైజ్ ఎక్సోప్లానెట్‌లు) కనుగొనడానికి ఉపయోగించిన టెలిస్కోప్? – *కెప్లర్ స్పేస్ టెలిస్కోప్*
- ఉపరితలం నుంచి ఉపరితలం వరకు 1500 కి.మీ దూరంలోని లక్ష్యాన్ని ఛేధించగల బాలిస్టిక్ క్షిపణి– షహీన్–II ను పరీక్షించిన దేశం? – *పాకిస్తాన్*
- 'నార్త్ ఈస్టర్న్ రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ' పరిశోధకులు 'జీలియన్‌గ్రాంగ్ ఎథినిక్ గ్రూప్'నకు చెందిన ఔషధమొక్కలను కనుగొన్నారు. వీరు ఏ రాష్ట్రానికి చెందినవారు? – *మణిపూర్*
- తన నూతన వాణిజ్య సంస్థ – 'న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్' (ఎన్‌ఎస్‌ఐఎల్)ను ఇస్రో ఎక్కడ ప్రారంభించింది? – *బెంగళూరు, కర్ణాటక*
- సుఖోయ్ కంబాట్ జెట్ (ఎస్‌యూ–30 ఎంకేఐ ఎయిర్‌క్రాఫ్ట్) నుంచి 500 కిలోల క్లాస్ గైడెడ్ బాంబును ఎక్కడ నుంచి డీఆర్‌డీఓ విజయవంతంగా పరీక్షించింది? – *పోఖ్రాన్, రాజస్థాన్*
- ప్రపంచంలోనే అతిపెద్ద అణుశక్తి ఐస్‌బ్రేకర్‌ను 'యూరల్' పేరుతో ఏ దేశం ప్రారంభించింది? – *రష్యా*
- సిక్కిం 6వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినవారు? – *ప్రేమ్‌సింగ్ తమాంగ్ (గోలే)*
- రెండోసారి అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసింది ఎవరు? – *పేమా ఖండూ*
- ఒడిశా ముఖ్యమంత్రిగా వరుసగా 5వ సారి ప్రమాణస్వీకారం చేసింది? – *నవీన్ పట్నాయక్*
- ఆస్ట్రేలియా ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసింది ఎవరు? – *స్కాట్ మోరిసన్*
- విభజిత ఆంధ్రప్రదేశ్ రెండో ముఖ్యమంత్రిగా 2019 మే 30న ప్రమాణ స్వీకారం చేసింది ఎవరు? – *వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి*
- పపువా న్యూగినియా 8వ ప్రధానిగా ఎవరు నియమితులయ్యారు? – *జేమ్స్ మరాపే*
- ఐసీసీ ర్యాంకింగ్స్ – ఒక్కరోజు అంతర్జాతీయ క్రికెట్ ఆల్‌రౌండర్స్ తాజా జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన షకీబ్– అల్–హసన్ ఏ దేశానికి చెందిన క్రికెటర్? – *బంగ్లాదేశ్*
- ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్ 2019 రెండో ఎడిషన్ ఎక్కడ జరిగింది? – *గువాహటి, అసోం*
- 2019 ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్–3 ఎక్కడ జరిగింది? – *అంటాల్యా, టర్కీ*
- మొనాకో గ్రాండ్ ప్రి 2019 విజేత? – *లూయిస్ హామిల్టన్*
- సుధీర్మన్ కప్ బ్యాడ్మింటన్ టైటిల్ 2019 16వ ఎడిషన్ విజేత? – *చైనా*
- ఇంటర్నేషనల్ డే ఆఫ్ యునైటెడ్ నేషన్స్ పీస్‌కీపర్స్ 2019 నేపథ్యం? – *ప్రొటెక్టింగ్ సివిలియన్స్, ప్రొటెక్టింగ్ పీస్*
- వరల్డ్ హంగర్ డే 2019– నేపథ్యం? – *# సస్టైన్‌అబిలిటైల్స్*
- ప్రపంచంలో 5వ అతి ఎత్తైన పర్వతం– 'మౌంట్ మకాలు'ను అధిరోహించిన తొలి భారతీయ మహిళ? – *ప్రియాంక మోహితే*
- ఐక్యరాజ్య సమితి– డ్యాగ్ హ్యామర్స్కజోల్డ్ మెడల్ (మరణానంతరం) పురస్కారం దక్కిన భారత పోలీస్ అధికారి? – *జితేంద్ర కుమార్*
- 2020లో నిర్వహించే పదో నేషనల్ సైన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌ఎఫ్‌ఎఫ్‌ఐ)కు ఆతిథ్యమివ్వనున్న నగరం? – *అగర్తల, త్రిపుర*
- వాయు కాలుష్యంపై అవగాహన పెంచడానికి ఇటీవల 'హవా ఆనే దే' అనే గీతాన్ని రచించిన గేయ రచయిత? – *స్వనంద్ కిర్కిరే*
- ప్రధాని నరేంద్ర మోదీ పదవీ ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిధులుగా ఏ అంతర్జాతీయ సంస్థ సభ్యులు హాజరయ్యారు? – *బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోపరేషన్(బిమ్స్‌టెక్)*
- రెండోసారి ఏర్పాటైన నరేంద్ర మోదీ ప్రభుత్వంలో అతిపిన్న వయస్కురాలైన మంత్రి? – *స్మృతీ ఇరానీ*
- ప్రధాన మంత్రి కిసాన్ పెన్షన్ యోజన (పీఎం–కేపీవై) కింద చిరు వర్తకులు, వ్యాపారులు, దుకాణదారులకు నెలకు ఎంత పెన్షన్ ఇవ్వడానికి మంత్రి వర్గం 31 మే 2019న ఆమోదం తెలిపింది? – *రూ. 3000*
- పశువుల పెంపకదార్లకు ఫుట్ అండ్ మౌత్ వ్యాధి (ఎఫ్ఎండీ)తో పాటు ఏ వ్యాధి నియంత్రణకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది? – *బ్రుసెల్లోసిస్*
- నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఎస్‌ఓ) సర్వే ప్రకారం 2017–18 సంవత్సరంలో భారతదేశ నిరుద్యోగిత శాతం? – *6.1%*
- అంతర్జాతీయ యోగా దినం (ఐడీవై) 2019 ని పురస్కరించుకుని 2 రోజుల యోగా మహోత్సవం ఎక్కడ జరిగింది? – *న్యూఢిల్లీ, ఢిల్లీ*
- రెండు రోజుల కళ, సంస్కృతి ఉత్సవం– 'ఎలిఫెంటా ఉత్సవం' ఎక్కడ జరిగింది? – *ముంబై, మహారాష్ట్ర*
- ప్రపంచపు దక్షిణ (సదరన్‌మోస్ట్) నగరంగా ఆవిర్భవించిన నగరం? – *ప్యూర్టో విలియమ్స్*
- ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) అంచనా ప్రకారం 2020 ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి శాతం? – *7.1 %*
- కేంద్ర గణాంక కార్యాలయం(సీఎస్‌ఓ) విడుదల చేసిన సమాచారం ప్రకారం 2018–2019 జనవరి–మార్చి(క్యూ4) త్రైమాసికానికి జీడీపీ వృద్ధి రేటు? – *5.8%*
- రెండు రాష్ట్రాల రహదారులు, ఇతర రోడ్డు అభివృద్ధి పథకాల కోసం ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) ఏ రాష్ట్రానికి 350 మిలియన్ డాలర్ల రుణాన్ని మంజూరు చేసింది? – *ఛత్తీస్‌గఢ్*
- 2018–19 ఆర్థిక సంవత్సరానికి భారత దేశ ఆర్థిక(ద్రవ్య) లోటు? – *3.4%*
- 'వరల్డ్ నో టొబాకో డే' సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రదానం చేసే 'టొబాకో కంట్రోల్ అవార్డ్ 2019'ను ఏ రాష్ట్ర ఆరోగ్య శాఖకు దక్కింది? – *రాజస్థాన్*
- ఏ ఐఐటీ తమ ప్రాంగణంలో స్పేస్ టెక్నాలజీ సెల్ (ఎస్‌టీసీ) ఏర్పాటు కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ – ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకుంది? – *ఐఐటీ గువాహటి*
- ప్రభుత్వ మౌలిక వసతుల అభివృద్ధి సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఏ సంస్థ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ (ఐడీఐపీ) డేటా ప్లాట్‌ఫార్మ్‌ను ప్రారంభించింది? – *ఐఐటీ మద్రాస్*
- అవసరార్థులకు తమ పరిధిలో యోగా కార్యక్రమాలు, శిక్షణా కేంద్రాలు, శిక్షకులు మొదలైన విషయాలు తెలుసుకొనేందుకు వీలుగా ఆయుష్ మంత్రిత్వశాఖ ప్రారంభించిన మొబైల్ యాప్? – *యోగా లొకేటర్*
- ఒడిశాలోని కియోంజర్ నియోజకవర్గం నుంచి 2019 సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటుకు ఎంపికైన అతి పిన్న వయస్కురాలైన గిరిజన మహిళ? – *చంద్రాణి ముర్ము*
- 2019 మే 31న భారత ఆర్థిక మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తొలి మహిళ? – *నిర్మలా సీతారామన్*

మిగతా రేపటి 'విద్య'లో... →